PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

గురువారం 19-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 196 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## పెట్రోల్, డీజిల్ ధరలు పెంచం

**- సోషల్ మీడియాలో ప్రచారం అంతా అబద్ధం ప్రకటన చేసిన కేంద్రం**




పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లు తీవ్ర అస్థిరతను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాలతో ఎప్పుడు ఎలాంటి పిడుగు తమపై పడుతుందో అనే ఆందోళన భారత్‌లోని వాహనదారులను టెన్షన్ పెట్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రణాళిక లేదని పెట్రోలియం మంత్రిత్వ శాఖ మంగళవారం ప్రకటించింది. అంతర్-మంత్రిత్వ శాఖల సమావేశంలో పెట్రోలియం మరియు సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వానికి లేదని క్లారిటీ ఇచ్చారు.

## ఒక్కో కుటుంబానికి కలిగే లబ్ధి ఎంతో లెక్కలతో చెబుతాం

అర్హులైన 53 లక్షల మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 1.06 కోట్ల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని వివరించారు.గవర్నర్ ప్రసంగంపై ప్రతిపక్ష సభ్యులు సలహాలు ఇస్తారని ఆశించామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని.. దిల్లీకి ఎన్నిసార్లయినా వెళ్తామని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీ వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలుస్తున్నామన్నారు. ప్రాంతీయ పార్టీగా ఉన్నప్పటికీ బీఆర్ఎస్ నేతలు ఎన్నోసార్లు దిల్లీకి చక్కర్లు కొట్టారని వ్యాఖ్యానించారు.



తమ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని బీఆర్ఎస్ ఆరోపించడం సరికాదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందనేది లెక్కలతో చెబుతామని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు.

## రెండో రోజూ స్టాక్ మార్కెట్ లాభాల్లో ముగిసింది

ఉదయం సూచీలు లాభనష్టాల మధ్య కదలికలు కనబరిచాయి, కానీ చివర్లో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో నిలిచాయి.




## ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ రైట్ హ్యాండ్ హతం

- గల్ఫ్ సహా పలు దేశాలలో అంతర్జాతీయ ప్రయాణాలు, భద్రతకు తీవ్ర అంతరాయాలు - అనేక దేశాల్లో చిక్కుకుపోయిన వేలాది మంది ప్రయాణికులు




## కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం




జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయమని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. జీవన్‌రెడ్డిని పార్టీ ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత కేసీఆర్ రావాలని కోరారు. " కేసీఆర్ అనుభవం అసెంబ్లీకి అవసరం. మంత్రుల మార్పులు, చేర్పుల్లో సీఎంకే పూర్తి స్వేచ్ఛ ఉంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## పార్టీని వీడటం ఖాయమే: జీవన్‌రెడ్డి



## 5 బిలియన్ల మందికి భోజనం సేవ ఇస్కాన్ అక్షయ పాత్ర ప్రారంభించిన భారత రాష్ట్రపతి



అక్షయ పాత్ర ఫౌండేషన్ తన 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటూ 5 బిలియన్ భోజనాల మైలురాయిని న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో స్మరించుకుంది. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు.

## హ్యామ్ రోడ్ల పేరిట రూ.18 వేల కోట్ల స్కామ్



రాష్ట్రంలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) రోడ్ల పేరిట రూ.18వేల కోట్ల స్కామ్ జరుగుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. హ్యామ్ రోడ్లకు 10శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇస్తున్నారన్నారు. " హ్యామ్ రోడ్ల ద్వారా కాంగ్రెస్‌కు వేల కోట్లు వస్తాయి. ఈ కమీషన్లను 4 రాష్ట్రాల ఎన్నికలకు పంపుతారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే టెండర్లు రద్దు చేయాలి. సీవోటీ అనుమతి.. 5 శాతం సీలింగ్ తప్పనిసరి చేయాలి. మొబిలైజేషన్ అడ్వాన్సులు రద్దు చేయాలి.

## సంపూర్ణ రుణమాఫీ అయినట్లు నిరూపిస్తే ఇక్కడే రాజీనామా:



కాంగ్రెస్ ప్రభుత్వం 67వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెబుతోందని.. కానీ, ఇచ్చింది కేవలం 11వేల ఉద్యోగాలేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలు చేశారు."అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ అన్నారు.. అది ఉత్తుత్తి క్యాలెండర్ అయింది.

## సభకు విధిగా రావాల్సిందే

- అధికారం పోతే ఒక్కరిదే కాదు... అందరిదీ పోతుంది
- ప్రతిపక్షాల విమర్శలను గట్టిగా తిప్పికొట్టాలి
- బయట వ్యక్తిగతంగా చిట్‌చాట్‌లు వద్దు
- సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలను హెచ్చరించిన సీఎం



"శాసనసభకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలి. కొందరు అసెంబ్లీకి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోతున్నారు. ఇలా ఎమ్మెల్యే పదవికి అన్యాయం చేయొద్దు. ఇకపై ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సభ్యుల హాజరును నమోదు చేస్తాం" అని తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించినట్లు సమాచారం. సోమవారం శాసనమండలి కమిటీ హాలులో జరిగిన కాంగ్రెస్ శాసన సభాపక్ష (సీఎల్పీ) సమావేశంలో ఆయన వివిధ అంశాలను ఎమ్మెల్యేలకు వివరించారు.పార్టీవర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు సీఎం మాట్లాడుతూ... "మీరు శాసనసభ్యులుగా ఎన్నికవడానికి ఎంతోమంది అనేక విధాలుగా కష్టపడారు. ఇప్పుడు మీరు సభలో కూర్చోకుంటే అసలు ఎమ్మెల్యేగా ఎన్నికవడమెందుకు? సభకు రాకుండా ఆ పదవికి అన్యాయం చేయొద్దు.

# జనగామ సమస్యలపై అసెంబ్లీలో గళం మెత్తిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు జనగామ నియోజకవర్గంలో రోడ్ల పనులు పూర్తిగా నిలిచిపోయాయి.ఎంఆర్ఆర్, సీఆర్ఆర్, పంచాయతీ రాజ్, హ్యామ్, ఆర్అండ్ బి రోడ్లకు ముర్రం మట్టి కూడా వేయలేదు.నియోజకవర్గంలో 131గ్రామాలు, 2 పట్టణాలు, 42 వార్డులు ఉన్న ప్పటికీ అభివృద్ధి లేదు..జనగామ ప్రాంతంలో బస్సుల సమస్య తీవ్రంగా ఉంది..రోజుకు కేవలం 2 ట్రిప్పులు మాత్రమే నడుస్తున్నాయి. జనగామ, హుస్నాబాద్, హైదరాబాద్ తో పాటు పలు డిపోల వద్ద కొత్త బస్సులు కోరితే రోడ్లు బాగాలేవని అధికారులు నిరాకరిస్తున్నారు.హుస్నాబాద్ వైపు వెళ్లే రోడ్డు వద్ద బ్రిడ్జి మరమ్మతులకు రూ.90 లక్ష లు కోరినా ఆలస్యం చేశారు. చివరికి యువకులు ఆందోళన చేసి జైలు వెళ్లిన తర్వాతే నిధులు మంజూరు అయ్యాయి.చీటకోడూరు గ్రామానికి వెళ్లే రోడ్డు దయనీయ స్థితిలో ఉంది. ఎంఆర్ ఆర్ కింద మంజూరు అయినా పనులు ప్రారంభం కాలేదు.బండనాగారం నుంచి కట్కూర్, సుందరయ్య నగర్ నుంచి జన గామ, లద్దునూరు నుంచి వంగపల్లి రోడ్లకు రూ.13 కోట్లు మంజూరు అయ్యాయి. 2 సంవత్సరాలైనా పనులు ప్రారంభం కాలేదు. హ్యామ్ కింద మంజూరు చేసిన 3 రోడ్లకు ఇప్పటికీ టెండర్లు పూర్తి కాలేదు. ముత్యాల నుంచి వడ్లకొండ, చేర్యాల నుంచి నాగపూరి,రేబర్తి నుంచి కొండాపూర్, పంచాయతీ రాజ్ కింద 18 రోడ్లు మంజూరు చేసినా 2 సంవత్సరాలు 3 నెలల్లో ఒక్క మీటర్ రోడ్డు కూడా వేయలేదు టెండర్లు కూడా ప్రారంభం కాలేదు.సిద్దిపేట దుద్దెడ నుంచి జనగామ హైవే పనులు పూర్తికావడంలో విఫలం అయ్యింది.చేర్యాల పట్టణంలో రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వేలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. బచ్చన్నపేట వద్ద 2 కి.మీ రోడ్డు రాళ్లతోనే ఉంది. చంపక హిల్స్ దగ్గర రోడ్డు ప్రమాదకరంగా ఉంది.. రెండు వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. కల్వర్టులు సీసీతో, మిగతా రోడ్లు తారుతో ఉండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.నాగిరెడ్డి పల్లి ప్రాంతానికి బస్సులు లేక విద్యార్థులు ఇతర జిల్లాకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది గజ్వేల్ నుంచి బచ్చన్నపేట మీదుగా హైదరాబాద్ మార్గంలో బస్సు లు తగ్గించారు. మద్దూర్, సలాకాపూర్, దూలిమిట్ట ప్రాంతాల్లో బస్సులు సగానికి తగ్గించారు. వెంటనే రోడ్ల పనులు ప్రారంభించి పూర్తి చేయాలి..హైవేలు మరమ్మ తు చేయాలి.బస్సుల సంఖ్య పెంచాలి..పునరుద్ధరించాలి..ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పీకర్ ద్వారా సంబంధిత మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.

**- వీర బైరాన్‌పల్లిగా నామకరణం చేయాలి.**

**- బైరన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్‌కు చారిత్రక గుర్తింపు ప్రకటించాలని విజ్ఞప్తి.**

**- అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కల్పించాలి.**

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ సాయుధ పోరాటంలో సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలం బైరన్‌పల్లి గ్రామ ప్రజలు ప్రదర్శించిన ధైర్యసాహసాలను గౌరవిస్తూ వారి బలిదానాలను స్మరించేందుకు ఆ గ్రామానికి వీర బైరాన్‌పల్లిగా నామ కరణం చేయాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు సంబంధించి పర్యాటక, సంస్కృతి, పురావస్తు శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావుకు బుధవారం ఎమ్మెల్యే డా. పల్లా వినతిపత్రం సమర్పించారు.అదేవిధంగా బైరన్‌పల్లి, కూటిగల్, లింగాపూర్ గ్రామాలను చారిత్రక ప్రాముఖ్యత గల



ప్రదేశాలుగా అధికారికంగా ప్రకటించాలని కోరారు. ఈ ప్రాంతాలలో పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి, బైరన్‌పల్లిలోని ప్రసిద్ధ బురుజు సహా ఇతర చారిత్రక కట్టడాలను పరిరక్షించాలని సూచిం చారు.తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియ జేసేలా పాఠ్యపుస్తకాలలో చేర్చాలి.ఈ ప్రాంతంలోని అమరవీరుల కుటుంబాలకు, ప్రాణాలతో బయటపడిన వారికి తగిన ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు.ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిం చి, పర్యాటకంగా అభివృద్ధి చేస్తే చరిత్రకు గుర్తింపుతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

# చేర్యాల షాదీఖానా అభివృద్ధికి ఎంపీ నిధులనుండి పది లక్షలు.

**- భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని క్యాంప్ ఆఫీస్ లో చేర్యాల మండలం మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి ఖాజా ఆధ్వర్యంలో చేర్యాల ముస్లిం మైనారిటీ సోదరులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల షాదీఖానా అభివృద్ధి నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 10 లక్షల రూపాయల ప్రొసిడింగ్ కాఫీని ఇవ్వడం జరిగింది.చేర్యాల పట్టణంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం గతంలో కాంగ్రెస్ హయాంలోనే షాదీ ఖానా మరియు కబ్రాస్తాన్ ప్రహరీ గోడ అదేవిధంగా ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మైనారిటీలకు రిజర్వేషన్ పరంగా ఐదు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. గత 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీల కోసం ఏమాత్రం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మేము కోరిన వెంటనే ఎంపీ చాపల కిరణ్ కుమార్ రెడ్డి మా మైనార్టీల క్షేమం కోసం ఈ నిధులు మంజూరు చేసినందుకు మా తరపున ఎంపీ కి మరియు సహకరించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కి ముస్లిం మైనారిటీల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ,బడే మియా,



ఎండి జహీరుద్దీన్ ,ఎండి నవాజ్ అఖిల్ సయ్యద్ ఫరీద్ ఎండి షాహిద్ ఎండి సోహెల్ ఎండి హాజీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పాత్ర కీలకం

**- తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్**

మేకార్తి దినపత్రిక హైదరాబాద్

ఏ రంగంలోనైనా మహిళల పాత్ర చాలా కీలకమని తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిణామమని పేర్కొన్నారు.వివాహ సంబంధాల సంస్థలను ఏర్పాటు చేసి సంబంధాలను కుదిరిచ్చి జంటలను చేయడంలో మహిళల పాత్ర చాలా గొప్పదన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో




అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గోప ప్రెసిడెంట్ బండి సాయన్న గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, సామ స్వరూప గౌడ్, మామిండ్ల మాధవి, చండి శ్రీనివాస్ గౌడ్ హాజరై వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికి పరిమితమై గడప దాటని మహిళలు నేడు ఆకాశ మార్గాన ప్రయాణించి శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. మహిళలను తక్కువ అంచనా వేయొద్దని అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. వివాహ సంబంధాలను కలపడంలో మధ్యవర్తిగా ఉంటూ ఎంతో సేవ చేస్తున్నారని చెప్పారు. పెళ్లి అనేది ఒక కళ అని అటువంటిది ఇరు వర్గాలను ఒప్పించి పెండ్లి వరకు తీసుకువచ్చేందుకు మ్యారేజ్ బ్యూరోలు ఎంతో కష్టపడతారని తెలిపారు. ఎటువంటి ఫలితం ఆశించకుండా జంటలను ఒకటి చేయడంలో మహిళలు ప్రముఖంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పన్యాల మమతా గౌడ్, మహేశ్వరి గౌడ్, ఈశ్వర్ నేత, హరీష్ కుమార్, భాగ్యలక్ష్మి, నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ప్రెసెంటేషన్ పాఠశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహణ.

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల ప్రెసెంటేషన్ పాఠశాలలో ఉగాది పండుగను ఉల్లాసంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో హాజరై పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉగాది ప్రాధాన్యతపై ప్రసంగంతో పాటు ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు, ఉగాది పచ్చడి రుచిని ఆస్వాదించారు .ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ, ఉగాది కొత్త సంవత్సరానికి ఆరంభం మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, లక్ష్యాలకు నాంది అని తెలిపారు. విద్యార్థులు తమ జీవితంలో క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.



# గ్రీన్ ఇండియా ఛాలెంజ్:

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్లకుంటలో గండి రాజయ్య -- స్వప్న పదవి విరమణ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని ఒక స్ఫూర్తిదాయక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ స్ఫూర్తితో హరిత సేనలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో గండి రాజయ్య -- స్వప్న వేప చెట్టును నాటడం జరిగింది. చెట్టు నాటడం సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్టు నాటడం అంటే కేవలం ఒక మొక్కను నాటడం మాత్రమే కాదు భవిష్యత్ తరాలకు శ్వాసను, జీవాన్ని, ప్రకృతిని అందించడం పదవి విరమణ రోజున ఒక చెట్టును నాటడం ద్వారా మన సేవలు ముగిసినా... మన స్ఫూర్తి ప్రకృతిలో కొనసాగాలి" అనే గొప్ప సందేశాన్ని అందించారు.ఈ మహోన్నత కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ గండి రాజయ్య -- స్వప్న హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా అధ్యక్షులు గోపి, కోఆర్డినేటర్ బియ్యు నందు, సర్పంచ్ గోకల సుమలత -- రంజిత్, ఉప సర్పంచ్ గడ్డం జలంధర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మర్రిపల్లి లావణ్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు, మాజీ ఉప సర్పంచ్ నూతిపెల్లి శంకర్, ముగాల నరేందర్, రాజేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎం ఈ ఎఫ్ మరియు ఎం జె ఎఫ్ నాయకులు.



మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ముత్యాల యాదమ్మ-యాదగిరి కూతురు వివాహము సిద్దిపేట పట్టణంలో ఆర్ఎస్ మెట్రో గార్డెన్ లో ఘనంగా జరిగినది. ఈ వివాహానికి ముఖ్య అతిథులుగా ఎం ఈ ఎఫ్ మరియు ఎం జె ఎఫ్ నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, దళిత జర్నలిస్టుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కర్రోల్ల అన్నమ్మ, ఎం ఈ ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మరాఠీ సంతోష్, ఎం జె ఎఫ్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కర్రోల్ల నవజీవన్, ఎం ఈ ఎఫ్ నాయకులు కిష్టయ్య,స్వర్ణ కుమార్, శ్యామల, నరేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మట్టిబిడ్డకు దక్కినగౌరవం.



**- డాక్టర్ నందిని సిధారెడ్డి కి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం.**

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రఖ్యాతరచయిత,కవి,విమర్శకుడు నందిని సిధారెడ్డి ని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వరించడం తెలంగాణ మట్టిబిడ్డకు దక్కినగౌరవం అని చేర్యాల రచయితల సంఘం కవులు హర్షం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో తలెత్తిన సామాజిక అంశాల నేపథ్యంలో ఆయన రాసిన ' 'అనిమేష ' కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం ప్రకటించడం తెలంగాణకు గర్వకారణమని, సిద్దిపేట ముద్దుబిడ్డ తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడిగా పనిచేసిన సిధారెడ్డి తెలంగాణ భాషాసాహిత్యాలకు చేసినసేవ చాలా గొప్పదని వారు కొనియాడారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందడం పట్ల సిధారెడ్డి కి మంగళగిరి రామచంద్రమూర్తి,ఎలికట్టె ఆయిలయ్య, గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ, వుప్పల ప్రభాకర్,తౌట రామాంజనేయులు, పాశికంటి వెంకటరమణ, ఎక్కలదేవి సుధాకర్, శ్రీవాణి,రాంరెడ్డి, పిన్నింటి రత్నం, అంబటి అంజయ్య, మల్లావఝుల చంద్రశేఖర్ శ్రీనివాస్ రెడ్డి, కూరపాటి మధు తదితరులు అభినందనలు తెలియజేసారు.

## ఎల్ పీజీ గ్యాస్ సరఫరాపై వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక ఏర్పాట్లు



మేకార్తి దినపత్రిక,మార్చి 18 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఎల్‌పీజీ గ్యాస్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించేందుకు టి. సృజన, వి. వినాయక్ లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 8008429738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ఎల్‌పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతో పాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామన్నారు. కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

– సర్పంచ్ మల్లుగారి పద్మ..



మేకార్తి దినపత్రిక మార్చి 18 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో 11వ వార్డు 12వ వార్డులో నీటి ఎద్దడి ఉన్నదని వార్డు సభ్యులు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో సర్పంచ్ మల్లు గారి పద్మ తక్షణమే గ్రామపంచాయతీ నిధుల నుండి బుధవారం బోరు వేయించడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ ఇంకా గ్రామంలో ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటే నా దృష్టికి తేవాలని తక్షణమే నివారిస్తామని ఆమె మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ 11వ వార్డు సభ్యులు దేవసాని కృష్ణ. 12వ వార్డు సభ్యులు కరవారి శంకర్. మరియు వార్డు ప్రజలు మాకు తక్షణమే నీటి ఎద్దడి తీర్చినందుకు 11వ వార్డు సభ్యులు 12వ వార్డు సభ్యులకు మరియు గ్రామ సర్పంచ్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## ముస్లిం సోదరులకు ఇద్ కా తోఫా పంపిణీ

– మైనార్టీ సోషల్ వెల్ఫర్ జిల్లా అధ్యక్షురాలు భారతి...




మేకార్తి దినపత్రిక మార్చి 18 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటమండలకేంద్రంలో రంజాన్ కానుకగా ముస్లిం పేద మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వారి సాంప్రదాయాలకు అనుగుణంగా ఈద్ ముబారక్ ఈద్ కా తోఫా లో భాగంగా చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షురాలు భారతి ఎమ్మార్వో మారుతిరెడ్డి ఎస్సై అనిల్ కుమార్ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ వాడ్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్స్ ఏకదండి స్వామి గ్యార దేవరాజు అర్జున్ దమ్మన్నపేట సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి మైనార్టీ నాయకులు సాజిద్ హాష్మీ మహమ్మద్ అలీ ఆరిఫ్ జుబేర్ యాదుల్ల నాయకులు శనిగరపు శంకర్ బంగ్లా రాజుగౌడ్ అక్క పెల్లి బాలయ్య రాజశేఖర్ వేషాల వెంకటి మల్యాల రాజవీర్ ప్రవీణ్ నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహాయం కోసం వేడుకుంటున్న ఓ కన్నపేగు .

– జన్యుపరమైన వ్యాధితో అపన్న హస్తం కోసం ఎదురుచూపు.

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కోతి రమ్య వయస్సు 25 సంవత్సరాలు గ్రామం ఆకునూరు,మండలం చేర్యాల, జిల్లా సిద్దిపేట జీవితం ఇప్పుడు చాలా కష్టమైన పరిస్థితిలో ఉంది. ఇప్పటికే ఆమె తండ్రి కోతి ఆనందం జన్యుపరమైన వ్యాధితో మరణించారు. ఆ తరువాత ఆమెకు అండగా ఉండాల్సిన సొంత అన్న రాజు (26) కూడా అదే వ్యాధితో కన్నుమూశారు. ఇంత చిన్న వయస్సులోనే తండ్రి, అన్నను కోల్పోయిన రమ్య జీవితంలో ఎంతో బాధను చూసింది. అయినా కూడా ఆమె చిన్నప్పటి నుంచి చదువులో, ఆటలలో చురుకుగా ఉండే అమ్మాయి. కానీ న్యూమోనియా వ్యాధి కారణంగా ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం మధ్యలోనే తన చదువును ఆపివేయాల్సి వచ్చింది. ఇప్పుడు రమ్య కూడా అదే జన్యుపరమైన వ్యాధితో తీవ్రంగా



బాధపడుతోంది. వెనుక ముందు చూసుకునే వారు ఎవరూ లేని పరిస్థితి. ఆమె తల్లి శ్యామల ఎంతో బాధతో తన కూతురిని కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ఆర్థిక పరిస్థితి లేక హాస్పిటల్‌కు తీసుకెళ్లడం కూడా చాలా కష్టంగా మారింది. ఒక తల్లి తన కూతురిని కాపాడుకోవడానికి ప్రభుత్వ సహాయం, తోటి మనసున్న వ్యక్తుల సహాయం కోసం ఎదురుచూస్తోంది. దయచేసి మీ వంతు సహాయం చేసి ఒక ప్రాణాన్ని కాపాడండి. మనుషుల్లో మానవత్వం ఇంకా మిగిలే ఉందని చూపెడదాం ఎవరైనా దాతలు రమ్య తల్లి శ్యామల ఫోన్ నవంబర్ 8106779672 కు సంప్రదించాలని వేడుకుంటున్నారు.

# శ్రీవాణి స్కూల్ లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు

మే కార్తి దినపత్రిక సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మార్చి 18

ఉగాది తెలుగువారి అత్యంత ముఖ్యమైన నూతన సంవత్సర పండుగ అని పాఠశాల డైరెక్టర్ జి. శ్రీకాంత్ అన్నారు . చైత్ర శుద్ధ పాడ్యమి నాడు జరుపుకునే ఈ పండుగ, వసంత ఋతువు ఆగమనాన్ని, కొత్త ఆశలను సూచిస్తుంది. షడ్రుచుల ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం, కొత్త బట్టలు, ఇంటి అలంకరణ ఈ పండుగ ప్రత్యేకతలు. సృష్టి ఆరంభమైన రోజుగా, రాముడి పట్టాభిషేకం జరిగిన రోజుగా దీనిని భావిస్తారు.అని అన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ





ఉగాది పండుగ విశేషాలు: ప్రాముఖ్యత: “యుగ” (కొత్త కాలం) ం “ఆది” (ప్రారంభం) = ఉగాది. తెలుగు సంవత్సరం మొదటి రోజు.ఉగాది పచ్చడి (షడ్రుచులు): వేపపువ్వు (చేదు – బాధ), బెల్లం (తీపి – సంతోషం), మామిడికాయ (వగరు – కొత్త సవాళ్లు), చింతపండు (పులుపు – నేర్పు), ఉప్పు (కారం – ఉత్సాహం), కారం (మంట – క్రోధం) లతో చేసే పచ్చడి. ఇది జీవితంలోని సంతోష, దుఃఖాల సమ్మేళనాన్ని సూచిస్తుంది.ఆచారాలు: తెల్లవారుజామున స్నానాలు, ఇంటికి మామిడి తోరణాలు, ముగ్గులు, కొత్త బట్టలు ధరించడం.అనవయితీగా వస్తుంది పంచాంగ శ్రవణం: కొత్త సంవత్సరం ఎలా ఉండబోతుందో, రాశుల ఫలాలు, గ్రహాల స్థితిగతులను తెలుసుకోవడం. ఈ పండుగ ప్రత్యేకత ఆధ్యాత్మికత: బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజుగా, విష్ణువు మత్స్యావతారం దాల్చిన రోజుగా పురాణాలు చెబుతున్నాయి. అని అన్నారు

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐ.పి.ఎస్

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 18.

ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద ‘స్టాటిక్ ఫోర్స్’తో పటిష్ట భద్రత ?అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు ?విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలావాతావరణంరాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించబడుతున్ననేపథ్యంలో, కరీంనగర్ నగరంలోనిపలు పరీక్షా కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ఆలంఐపిఎస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల వద్ద జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘానుఆయనక్షుణ్ణంగాపరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,పరీక్షలుపారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఒక నిరంతర నిఘా ఉంచేందుకు ‘స్టాటిక్ ఫోర్స్’నుకేటాయించామని, పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను



ఆదేశించారు. ఈ పర్యటనలో ఇతర పోలీసు అధికారులు మరియు విద్యాశాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనర్ ని కలిసిన ఆలయ వర్గాలు.

మేకార్తి దినపత్రిక మార్చి 18 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా జాతరకు విచ్చేసిన భక్తులకు శాంతి భద్రతలు కల్పించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేసినందుకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ కి ఆలయ వర్గాలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించి, స్వామివారి ప్రసాదం మరియు చిత్రపటాన్ని



సమర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, భక్తులకు ట్రాఫిక్ నియంత్రణ, శానిటేషన్, వసతి మరియు తాగునీటి ఏర్పాట్లు ఎంతో అవసరమని, ఈ సౌకర్యాలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విషయాలను పోలీస్ శాఖ తరఫున సంబంధిత ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.అలాగే, వచ్చే సంవత్సరం జాతరను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ కి పోలీస్ శాఖ ద్వారా ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సదానందం , దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు గంగం నరసింహారెడ్డి , లింగం, మల్లేశం, ఎల్లయ్య యాదవ్, వంగరి వరలక్ష్మీ నాగరాజు , ఏఈఓ సుదర్శన్ , ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ మరియు అర్చక బృందం సభ్యులు మనోహర్, సూర్యకుమార్, రేవణ, సిద్దేశ్వర్, వీరేశలింగం , చేర్యాల సీఐ రమేష్ , కొమురవెల్లి ఎస్సై మహేశ్ , పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

– రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...

మేకార్తి దినపత్రిక మార్చి 18 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి) నీ కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు పలువురు రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు ఆస్పత్రిలో ఏఏ సేవలు అందుబాటులో ఉన్నాయో వైద్యుల నుంచి వివరాలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఇన్ పేషెంట్ వార్డులు మందులు ఇచ్చే గది స్టోర్ రూమ్ వ్యాక్సిన్ గది ఎక్స్ రే గది యునాని హాస్పిటల్ ఆసుపత్రి ఆవరణ అంత పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ శుభ్రంగా ఉండాలని ఎంపీడీవోకు సూచించారు ఆసుపత్రిలో అవసరమైన మరమత్తులు పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వైద్యులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి జి ఈ డబ్ల్యూ ఐడిసి ఈఈ అశోక్ కుమార్. జిల్లా వైద్యాధికారి రజిత. డిసిహెచ్ ఎస్ రవీందర్. సర్పంచ్ మల్లుగారి పద్మ.



తాసిల్దార్ మారుతి రెడ్డి. ఎంపీడీవో రాజేందర్. డాక్టర్ సృజన్ సిబ్బంది పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశా వర్కర్ల కామారెడ్డి కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం..

**- భారీ కేట్లను పక్కకు జరిపి గేటు వద్ద ఆందోళన నిర్వహించిన ఆశ వర్కర్లు, సి.ఐ.టి.యు. నాయకులు**

**- పోలీసుల దాడిలో గాయపడ్డ ఆశా వర్కర్లు**

మేకార్తి దినపత్రిక

మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ నరేష్ పై నిర్భయ కేసు నమోదు చేయాలని సస్పెండ్ చేసే అరెస్టు చేయాలని డిమాండ్ సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది ధర్నాకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు భారీ కేట్లను తోసేసి కలెక్టరేట్ గేటు ముందుకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగి పలువురు ఆశా వర్కర్లకు గాయాలయ్యాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే చంద్రశేఖర్ ముదం అరుణ్ లు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలుపుదామని వెళితే పోలీసుల అత్యుత్సాహం వల్ల ఉద్రిక్తత కి దారితీసిందని పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐ నరేష్ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఇష్టానుసారంగా బూతులు మాట్లాడుతూ దౌర్జన్యం చేశాడని మహిళలను చూడకుండా



చేతులు పట్టుకొని లాగేస్తూ తాకుతూ అసభ్యంగా ప్రవర్తించాడని వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 48 గంటలుగా ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు నిరసన తెలిపిన కానీ పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఇప్పుడు మరవడం సరైన పద్ధతి కాదని అన్నారు వెంటనే ఆశ వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని లెప్రసీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల చలో హైదరాబాద్ కీ పిలుపునిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నరసింహులు సత్యం మోహన్ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇందిర రాజశ్రీ నాయకులు మమత లావణ్య గీత లలిత ఎల్లారెడ్డి మంజుల అనిత ప్రమీల వనిత భాగ్యలక్ష్మి లత సుధారాణి పద్మ గంగమణి మణెమ్మ యశోద పుష్ప నాగమణి కామేశ్వరి శశికళ తదితరులు పాల్గొన్నారు.

# వారపు వడ్డీ విషవలయం నుండి సామాన్య ప్రజలకు విముక్తి..

**- వడ్డీ ముఠా గుట్టురట్టు చేసిన కామారెడ్డి పోలీసులు..**

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రతీరోజు సూర్యుడు ఉదయించడం లోకానికి వెలుగును పంచడానికే కావచ్చు.. కానీ అప్పులు చేసిన పేదవారికి మాత్రం మరొక రోజు వడ్డీ పెరిగింది అనే భయం కోసమే. ఆపద సమయంలో చేబదులు అడిగితే, "మేమున్నాం" అని కొండంత అండగా కనిపించే వడ్డీ వ్యాపారులు, తీరా సమయం గడిచేకొద్దీ నోరు తెరిచిన బకాసురుల్లా మారిపోతున్నారు. సామాన్యుడికి ఉన్న అత్యవసరాన్ని, అతడు ఇంకెక్కడికీ వెళ్లలేడనే నిస్సహాయతను ఒక "అలుసుగా" తీసుకుని, వారి రెక్కల కష్టాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుంటున్నారు. ఒక సామాన్య ఆటో డ్రైవర్.. ప్రతీ రోజు రాత్రి, పగలు తేడాలేకుండా ఎండనక, వాననక కష్టపడితే వచ్చే ఆ నాలుగు వందల రూపాయల కోసమే అతని ఆరాటం. కానీ, ఆ సంపాదన ఇంటికి చేరకముందే రోడు మీద పొంచి ఉంటాడో "వడ్డీ బకాసురుడు" "వారం తిరిగింది.. వడ్డీ ఏది?" అంటూ గర్జించే ఆ గొంతు వింటేనే ఆ పేదవాడి గుండెల్లో రైళ్లు పరిగెడుతాయి. సహాయం పేరుతో మొదలయ్యే ఈ బంధం, చివరకు ప్రాణాలు తీసే మృత్యుపాశంలా మారుతోంది. ముఖ్యంగా ఈ వారపు వడ్డీల విషవలయం సామాన్యుడి రక్తాన్ని జుర్రుకుంటోంది. వారం తిరగకముందే అసలు కంటే ఎక్కువ వడ్డీని గుంజుతూ అమాయక ప్రజల జీవితాలను వీరు చిన్నాభిన్నం చేస్తున్నారు. తాజాగా కామారెడ్డి టౌన్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ ముఠాను పట్టుకోవడం జరిగింది. బ్యాంకుల వద్ద మాటు వేసి, అత్యవసరంగా లోన్లు కావాల్సిన ఆటో డ్రైవర్లు, రైతులు మరియు నిరుపేదలను లక్ష్యంగా చేసుకుని, అప్పులు ఇస్తామంటూ ఆశ చూపి, ముందస్తుగానే వడ్డీ పేరుతో నగదు వసూలు చేస్తూ ఈ గ్యాంగ్ వంచనలకు పాల్పడుతోంది. కేవలం కామారెడ్డిలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లోని వెస్ట్ గోదావరి, రాజమండ్రి వంటి ప్రాంతాల్లోనూ వేళ్లూనుకున్న ఈ ముఠా నుండి వందలాది ప్రామిసరీ నోట్లు, ఖాళీ చెక్కులు, వేలిముద్రల పత్రాలు మరియు బంగారాన్ని అంతేకాకుండా వారు ఉపయోగిస్తున్న ఒక నంబర్ ప్లేట్ లేని ఒక వాహనం పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ముఖ్యంగా సత్తి సాయిరామ్. తలారి రాజు వంటి నిందితులు బాధితులను వారం వారం అసలుతో సహా కట్టాలని బెదిరిస్తూ, వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్న క్రమంలో పోలీసులు పకడ్బందీగా దాడి చేసి వారిని కటకటాల్లోకి నెట్టారు. అయితే, "అన్యాయం ఎంతో కాలం సాగదు" అని నిన్నటి పోలీసుల చర్య నిరూపించింది. బాధితుడు




ధైర్యంగా ముందుకు వచ్చి కామారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు నిందితుల ఆట కట్టించారు. నిందితులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి జైలు ఊచల వెనక్కి నెట్టడమే కాకుండా, వారి వద్ద బందీలుగా ఉన్న వందలాది ప్రామిసరీ నోట్లు, చెక్కులు, నగదు మరియు బంగారం, వాహనం స్వాధీనం చేసుకున్నారు. చట్టం ఎవరినీ వదలదని పోలీసులు గట్టి హెచ్చరిక జారీ చేశారు. బాధితులు భయపడకుండా పోలీసులను ఆశ్రయిస్తే, ఇలాంటి అరాచక శక్తుల పీడ వదిలించడం సాధ్యమేనని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

# ప్రజాపాలనప్రగతి,,,కాటాపురంకు పురోగతి!!

**- సబ్ టేషన్ లొ 3,15 ఎం వి ఎ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు,,,**

**- 99రోజులకార్యక్రమంలొవిద్యుత్ లోవొల్టేజి పరిస్కారం,,**

**- ఈగ్రామానికి ప్రత్యేకంగాలోవొల్టేజిని అరికట్టుటకు,,,**

**- ట్రాన్స్ ఫార్మర్లనుప్రారంభించిన సర్పంచు దిడ్డిమొహన్ రావు,,**

**- ఇకనుంచి విద్యుత్ సమస్య తలెత్తకుండా ఇవి దోహదం,,**

**- ఎస్ ఈ ఆనందం ప్రత్యేకచొరవతొ ఏర్పాటు,,,**

మేకార్తి దినపత్రిక

ప్రజాపాలన ప్రగతిలొ బాగంగా 99 రోజుల కార్యక్రమంలొ గ్రామాలకు విద్యుత్ వెలుగుల ప్రగతి కలుగుతున్నాయి,,ఇందులొ బాగంగా తాడ్వాయి మండలం లోని కాటాపురంలొ ఉన్నటివంటి విద్యుత్ సబ్ స్టేషన్ లొ ఫిషర్ చానల్ లోవొల్టేజిని అరికట్టెందుకోసం 3,,15 ఎం వి ఎ శక్తిగల రెండు ట్రాన్స్ ఫార్మర్లను



ఏర్పాటు చేయించినట్లు ట్రాన్స్ కొ ఎన్ పి డి ఎల్ ఎస్,, ఈ ఆనంద్ కృషితొ తెప్పించారని డి ఈ పుల్సం నాగేశ్వర్ రావు తెలిపారు, ఈట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుతొ కాటాపురం టౌన్ కు విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు, అంతెకాకుండా మరొక ట్రాన్స్ ఫార్మర్ ద్వార ఈగ్రామం పరిదిలొని గ్రామపంచాయితీలకు విద్యుత్ సరఫరా అందిస్తాయన్నారు, ఈ ట్రాన్స్ ఫార్మర్లను గ్రామాన్ని దృష్టిలొ ఉంచుకుని వీటిని ఏర్పాటుచేసినట్లు సూచించారు,,

**ట్రాన్స్ ఫార్మర్లనుప్రారంభించి నసర్పంచుదిడ్డిమొహన్ రావు**

కాటాపురంలొని సబ్ స్టేషన్ లొ విద్యుత్ ట్రాన్సుఫార్మర్లను సర్పంచు దిడ్డిమొహన్ రావు ప్రారంభించారు ఈసం దర్బంగా ఆయన మాట్లా డుతు ఎన్పిడిసి ఎల్ ఉన్నతాధికారుల ప్రత్యేక చొరవతొ విద్యుత్ సమస్య పరిస్కారం అవుతుందన్నారు చాలాకాలంగా ఈసమస్యతొ గ్రామస్తులు,,రైతులు ఇబ్బం దులు పడేదన్నారు ఎస్ ఈ పెద్దసారు చొరవ, డి ఈ పుల్సంనాగేశ్వర్ రావు పట్టుదలతొ ఈట్రాన్స్ ఫార్లను తెప్పించడ ఎంతొగొప్పవి షయం అన్నారు అంతెకాకుం డా కాటాపురం కు ఇకనుంచి కాటాపురంకు నిరంతర విద్యుత్ వెలుగు ఉంటా యన్నారు ఈక్రమంలొ చుట్టు పక్కల గ్రామపంచాయితిలకు కూడ నిరంతర విద్యుత్ వెలుగులు సరఫరా అయెం దుకు వీలుక లుగుతుం దన్నారు ఎన్పిడిసి ఎల్ ఎస్ ఈ ,,,డి ఈ పుల్సం నాగేశ్వర్ రావులకు ప్రత్యేక దన్య వాదాలు తెలిపారు,,ట్రాన్స్ కొ మండలస్తాయి అధికారులు, కాటాపురం గ్రామస్థాయి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు,

**హాజరైన ట్రాన్స్ కొ అధికారు లు,,గ్రామస్తులు,,,!!**

కాటాపురంలొని సబ్ టేషన్ లొ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ట్రాన్స్ కొ అధికారులు సిబ్బంది మేడిశెట్టిరమణయ్య ,నర్సింంరావు ,,సతీష్ కుమార్,అమీర్ పాషా,, హరీష్,,మకుందం,,గ్రామస్తులు గడ్డంసత్యం విజయ్,,రాజు తదితరులు

## 14 సంవత్సరాల బాలికలను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి టీకా వేయించాలి..

మేకార్తి దినపత్రిక

14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి. టీకా సేవల విస్తరణ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ( డిఎంహెచ్వో), కామారెడ్డి ద్వారా ప్రజలకు తెలియజేయబడునది ఏమనగా, 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి.(హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమం ఇప్పటికే జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది.ప్రస్తుతం ఈ టీకా క్రింది కేంద్రాలలో అందుబాటులో ఉంది: 1.ఏం.సి.హెచ్. బాన్సువాడ 2. జి.జి.హెచ్. కామారెడ్డి ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు, రేపటి నుండి క్రింది కేంద్రాలలో కూడా టీకా సేవలు ప్రారంభించబడుతున్నాయి: సి.హెచ్.సి. ఎల్లారెడ్డి సి.హెచ్.సి.పిట్లం ఈ టీకా గర్భాశయ క్యాన్సర్ నివారణకు అత్యంత ప్రభావవంతమైనది. అందువల్ల తల్లిదండ్రులు తమ 14 సంవత్సరాల బాలికలను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి టీకా వేయించాలి.ఈ టీకా సురక్షితమైనది, సమర్థవంతమైనది మరియు ఉచితంగా అందించబడుతుంది.టీకా వేయు సమయం: ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు.ప్రతి తల్లిదండ్రి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలి.

# జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం

మేకార్తి దినపత్రిక

నాయకులుతెలంగాణరాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకుడు సాధని భూమన్న యాదవ్. ఆధ్వర్యంలో 468 గ్రామ పంచాయతీల కు జిల్లా అధ్యక్షుడిగా గుగులోత్



శివరాం నాయక్ ని ఎన్నుకున్న సందర్భంగా సారపాక సెంటర్లో ఘన స్వాగతం పలికి సంబరాలు జరుపుకున్నారు. పూలమాలలతో, శాలువాల తో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

# స్కూటీ డిక్కీ నుంచి రూ.8 లక్షలు కొట్టేశారు

మేకార్తి దినపత్రిక



జహీరాబాద్ తహశీల్దార్ ఆఫీస్ వద్ద మంగళవారం స్కూటీ డిక్కీ నుంచి క్షణాల్లో రూ.8లక్షలు కొట్టేశారు. బాధితుడు నరసింహారెడ్డి భూమి రిజిస్ట్రేషన్ కోసం ఎస్బీఐ బ్రాంచ్ నుంచి రూ.8 లక్షలు డ్రా చేసి స్కూటీ డిక్కీలో పెట్టుకొని కార్యాలయం లోపలికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి దుండగులు నగదును దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు నుంచి దుండగులు వెంబడించి ఉంటారని అనుమానిస్తున్నారు.

# అవి పువ్వులు కాదు.. వానరాళ్లు

మేకార్తి దినపత్రిక

ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా అకాల వర్షం బీభత్సం సృష్టిస్తోంది. మంగళవారం పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద భారీ సైజులో వడగళ్ల వాన కురిసింది. గార్డెన్ ఏరియాలో పచ్చటి గడ్డిపై



వడగళ్లు పడటంతో తెల్లని పూలు పరిచినట్లుగా దర్శనమిచ్చాయి. ఈదురు గాలుల ధాటికి పలుచోట్ల మొక్కలు, చెట్లు నేలకొరిగాయి. ఈ దృశ్యాన్ని స్థానికులు ఆసక్తిగా చూసినప్పటికీ పంట నష్టంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జన గణన ఆధారంగానే సంక్షేమ పథకాల రూపకల్పన..

**- అదనపు కలెక్టర్ మధుమోహన్**

మేకార్తి దినపత్రిక

జనాభా గణన ఆధారంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల ప్రణాళికలు రూపొందించబడతాయని అదనపు కలెక్టర్ మధుమోహన్ పేర్కొన్నారు.



మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చార్జ్ అధికారులకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, 2027 జనాభా గణనను రెండు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా, గృహ గణన ప్రక్రియ మే 11, 2026న ప్రారంభమవుతుందని, రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని, మార్చి 1, 2027ను ప్రామాణిక తేదీగా పరిగణిస్తారని వివరించారు. ఈసారి గణనను ఆధునిక సాంకేతికతతో డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల వినియోగం తో గణనను చేపట్టడం జరుగుతుందని , ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యూమరేషన్ సౌకర్యాన్ని ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. గృహ గణనలో ఇంటి నిర్మాణం, సౌకర్యాలు, కుటుంబ వివరాలు, త్రాగునీరు, పారిశుధ్యం వంటి అంశాలతో పాటు గృహాల్లో ఉన్న వసతుల పై మొత్తం 33 ప్రశ్నల ద్వారా వివరాలు సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి సమాచారం నమోదు చేస్తారని, అధికారులు శిక్షణలో నేర్చుకున్న విషయాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి గణనలో తప్పకుండా చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి, పైస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టరేట్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సి.ఎం.ఎం.ఎస్. పోర్టల్ వినియోగం, హౌస్ లిస్టింగ్, ఎన్యూమరేషన్ స్వీయ గణన విధానాలపై శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ లో సీఈఓ చందర్, సి.పి. ఓ. రఘునందన్, డి.పి.ఓ. మురళీ, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుల విధానాలతో వ్యవసాయం సంక్షోభంలోకి
# కూలీలుగా మారుతున్న రైతాంగం

**– ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్**
**– రాష్ట్ర మహాసభల గోడ పోస్టర్ ఆవిష్కరణ**




మేకార్తి దినపత్రిక
అశ్వారావుపేట : దేశాన్ని ఏలుతున్న పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, ఫలితంగా రైతులు తమ భూములను కోల్పోయి కూలీలుగా మారుతున్నారని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం అశ్వారావుపేటలోని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పాలకులు స్వదేశీ వ్యవసాయ విధానాలను విస్మరించి, సామ్రాజ్యవాద మరియు స్వదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్ పోటీని తట్టుకోలేక రైతాంగం దివాలా తీస్తోందన్నారు. సొంత భూమి లేని వ్యవసాయ కూలీల సంఖ్య కోట్లకు చేరుతోందనీ, హెక్టారు లోపు భూమి ఉన్న రైతులు కూడా ఉపాధి లేక కూలీలుగా మారుతున్నారన్నారు.
సంవత్సరంలో కేవలం 60 రోజులు మాత్రమే పని దొరుకుతున్న దుస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న కూలీల బతుకులు బాగుపడాలంటే, వారికి కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన, బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పట్టాలు ఇవ్వకుండా ప్రభుత్వం అణచివేస్తోందని, అడవుల నుండి వారిని వెళ్లగొట్టి కార్పొరేట్లకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగం, రైతాంగ ఆర్థిక సంక్షోభం తీవ్రమవుతున్న నేపథ్యంలో, త్వరలో జరగనున్న ఏఐపీకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈనెల 21న అశ్వారావుపేట సత్యసాయి కళ్యాణ మండపంలో జరిగే ఏఐపీకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కావడిగుండ్ల సర్పంచ్ బాడిస లక్ష్మణరావు, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, పీవైఎల్ మండల కార్యదర్శి కుంజా అర్జున్, కంగాల మంగరాజు, కారం వెంకటేష్, గొంది లక్ష్మణరావు, ధర్మల రాంబాబు, కారం సీతారాములు, కారం తులసి, గోకినపల్లి గంగ, సున్నం చంద్రకాంత, వాసం పోతురాజు, కొమరం లక్ష్మి, కంగాల భూలక్ష్మి, మడివి శ్రీను, కంగాల వెంకటేష్, కన్నయ్య, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన దొంతికుంటచెరువు సర్వే..

**– ఆక్రమణదారుల గుండెల్లో వణుకేనా?**




మేకార్తి దినపత్రిక
అశ్వారావుపేట, :ఏళ్ల తరబడి సాగుతున్న అక్రమాల పర్వం, పాలకుల ఉదాసీనత, అధికారుల అండదండలు వెరసి 35 ఎకరాల విస్తీర్ణం కలిగిన దొంతి కుంట చెరువు నేడు 23 ఎకరాలకు కుంచించుకుపోయింది. మినీ ట్యాంక్ బండ్ పేరుతో ప్రభుత్వం రూ.5 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ, ఆ పనుల వెనుక సామాన్య రైతు ప్రయోజనాల కంటే ఆక్రమణదారుల స్వార్థమే ఎక్కువగా కనిపిస్తోందని ఆయకట్టు రైతాంగం గగ్గోలు పెడుతోంది. ఆలస్యంగానైనా కళ్లు తెరిచిన యంత్రాంగం బుధవారం సర్వే ప్రారంభించడంతో, ఈ సర్వే నిజంగా చెరువును కాపాడుతుందా? లేక ఆక్రమణలకు అధికారిక ముద్ర వేస్తుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది.?చెరువును సుందరీకరించాలన్న తలంపు మంచిదే అయినా, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు రైతులను ఆందోళనలో పడేస్తున్నాయి. ఆయకట్టుకు నీరు అందించాల్సిన కాలువలను వెంచర్ల పేరుతో పూడ్చివేస్తుంటే, అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట చేతికి వచ్చే తరుణంలో అభివృద్ధి పేరుతో చెరువు నీటిని తోడేయడం రైతుల పొట్ట కొట్టడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధులను పట్టించుకోకుండా చెరువు గర్భంలోనే సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం వెనుక అదృశ్య హస్తాలు ఎవరివి?? చెరువు రక్షణ కవచంలా ఉండాల్సిన పంచాయతీరాజ్ శాఖే, అక్రమాలకు రాజమార్గం వేసిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు స్థలంలో సిమెంట్ రోడ్లు వేయడం ద్వారా ఆక్రమణదారులకు పరోక్షంగా హక్కులు కల్పించారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆక్రమణదారులు విదిల్చే తైలాల కోసం అశ్వారావుపేట ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారని రైతాంగం తీవ్రంగా విమర్శిస్తోంది. రైతుల పోరాట ఫలితంగా ఎట్టకేలకు ప్రభుత్వం సర్వేకు శ్రీకారం చుట్టింది. ?35 ఎకరాల చెరువు 23 ఎకరాలకు ఎలా మారింది మిగిలిన 12 ఎకరాల చెరువు గర్భం ఏమైంది ఇప్పుడు చేస్తున్న సర్వేలో పాత రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయిస్తారా? లేక ప్రస్తుతం ఉన్న ఆక్రమణలను మినహాయించి కొత్త హద్దులు గీస్తారా" అని రైతులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పాత రెవెన్యూ రికార్డుల ప్రకారం 35 ఎకరాల విస్తీర్ణాన్ని గుర్తించాలని, చెరువు గర్భంలో అక్రమంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను డ్రైనేజీలను తక్షణమే తొలగించాలని, ఆయకట్టు కాలువలను పునరుద్ధరించి రైతులకు సాగునీటి భరోసా కల్పించాలని, ఆక్రమణలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట ప్రజలు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. సర్వే పూర్తయ్యాక ప్రభుత్వం తీసుకునే చర్యలే ఈ చెరువు భవిష్యత్తును తేల్చనున్నాయని, ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా కఠినమైన చర్యలు ఉండాలని, లేనిపక్షంలో అశ్వారావుపేట రైతాంగం ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు సిద్ధమవుతోందని సమాచారం.

# బిజెపి దామెర మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన

**– దామెర ఎమ్మార్వో కి వినతి పత్రం**



మేకార్తి దినపత్రిక
బిజెపి దామెర మండల శాఖ అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఇగ సహించదు తెలంగాణ - సేవ్ తెలంగాణ పోరు బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన తెలియజేస్తూ దామెర ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు పెంపు కావడం లేదని, రైతులకు రైతు భరోసా సమయానికి అందకపోవడం, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు అందకపోవడం, పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు కావడం లేదని, భూ సమస్యల పరిష్కారం కావడం లేదని, గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతులకు రైతు భరోసా సమయానికి అందించాలని, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు అందించాలని, పేదలకు గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని, భూ సమస్యల పరిష్కారం చేయాలని, గ్రామాల్లో ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, నియోజకవర్గ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పవుడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, వార్డ్ మెంబర్ వేల్పుల ప్రశాంత్, నాయకులు గువ్వ సాంబయ్య, కన్నె కొమురయ్య, పున్నం వేణు, చందు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లి మండలం ఖమ్మంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం



మేకార్తి దినపత్రిక
రాష్ట్ర మంత్రివర్యులు జ. దామోదర్ రాజానర్సింహా గారి ఆదేశాల అనుసరం నిధులతో ఖమ్మంపల్లి గ్రామంలో 9వ వర్డ్ మరియు 10వ వర్డ్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించటం జరిగింది. చాలా కాలంగా వేచి చూచిన మా కోరిక నెరవేర్చినందుకు మంత్రి గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసిన వర్డ్ లో గల ప్రజల మరియు గ్రామ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఖమ్మంపల్లి గ్రామంలో చాలా అభివృద్ధి కార్యక్రమలు జరుగుతున్నాయి, 30 లక్షలతో చిన్నచెల్మెడా వేళ్ళు దారిలో కలవట్టు మరియు మహిళా సమీక్య బిల్డింగ్ పనులు చాలా వేగంగా పనులు అవుతున్నాయి అన్నారు మంత్రివర్యులు మా గ్రామం పైన ప్రత్యేక దృష్టితో అభివృద్ధి వైపు నడిపిస్తున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు, సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జరీ ప్రభుదాస్ ఉపసర్పంచ్ తుడుం యాదమ్మ గారు యువజనా కాంగ్రెస్ నాయకులు తుడుం ప్రశాంత్ మండల సీనియర్ నాయకులు టి. సంగమేశ్వర్ మాజీ సర్పంచ్ జాస్మిన్ గుడ్డు పటేల్ పంచాయతి కార్యదర్శి శివకుమారి వర్డ్ సభ్యులు ఎల్లగారి రచ్చన్న వారిగుంతం బాబమ్మ బోయిని సంగమేశ్వర్ గడ్డమిది సిరాజోద్దీన్ కాసువాగుల ఫెరోజ్ బేగరి మీనాకల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కాలనివాసులు. జోగిపేట సంగమేశ్వర్ పైతర మల్లన్న కోట మహేష్ సాలె సంగమేశ్వర్ తప్ప ఖలీల్ రాజకుమార్ గుజ్జరీ బేగరి నరేష్ ప్రభు బేగరి ప్రవీణ్ తుడుం బైగారి పొలరాజ్ మంగలి రాజు బేగరి రాజు జుట్టు రాజు మంగలి దేశరత్ మంగలి నారాయణ బోయిని నారాయణ శ్రీను బుసరెడ్డిపల్లి సిద్దె అంజయ్య నక్కన్నగారి మహేష్ సింగూర్ మహిబాలిబోయిని కిష్టయ్య బేగరి సతీష్తుడుం బన్నీ బేగరి బన్నీ తుడుం పవన్ గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

# వ్యవసాయ మార్కెట్లో తహసీల్దార్ సైదులు ఆకస్మిక తనిఖీలు

**– రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచన**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వ్యవసాయ మార్కెట్లో తహసిల్దార్ సైదులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మార్కెట్లోకి వచ్చిన రైతులతో ప్రత్యక్షంగా ఆయన మాట్లాడి ధాన్యం కొనుగోలు విధి విధానాలు, మద్దతు ధర అమలు పరిస్థితిలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు తమ ధాన్యాన్ని అమ్మే సమయంలో ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను తెలుసుకొని ఎక్కడైనా మోసం జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్ సెక్రటరీ తో కలిసి పరిస్థితులను సమీక్షించి రైతుల నుంచి వచ్చినటువంటి ఫిర్యాదులను గమనించినట్లు తెలిపారు. ముఖ్యంగా ధాన్యం నాణ్యత కొలవడంలో ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం యంత్రాల ద్వారానే కొలవాలి. చేతులతో కానీ అనాధికార పద్ధతులతో నాణ్యతను అంచనా వేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వని ట్రేడర్స్ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. మార్కెట్కు వచ్చే రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

# ఉద్యమకారులను గుర్తించడానికి జ్యుడీషియల్ కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి

**– తెలంగాణ జేఏసీ రాష్ట్ర నాయకులు శ్రీను**



మేకార్తి దినపత్రిక
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నిజమేనా ఉద్యమకారులను గుర్తించడని రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఫ్రీడమ్ ఫైటర్ జేఏసీ నేత శ్రీనివాస్ వ్యక్తం చేశారు, రాష్ట్ర హైకోర్టు ఉద్యమకారులను అభయ హస్తం కింద కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ద్వారా ఆదుకోవాలని చెప్పింది. రాజకీయ పరిణామాలతో కమిటీ ఏర్పడితే ఉద్యమకారుల నష్టపోతారు. క్షేత్రస్థాయిలో నిజమైనా ఉద్యమకారులను గుర్తించడాన్ని చట్టబద్ధత కలిగిన జ్యుడీషియల్ కమిటీ ద్వారా పారదర్శకమైన గుర్తింపు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వరాష్ట్రం కోసం ప్రాణాలకు తెగించి కోట్లాడిన ఉద్యమకారుల తగిన గుర్తింపు గౌరవం దక్కాలి అంటే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర జేఏసీ నాయకులు శ్రీను కోరారు.

# స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇంకుడు గుంతలు మంజూరు

**– 23 గ్రామ పంచాయతీలకు మంజూరైనట్లు ఎంపీడీవో వెల్లడి**

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద ఇంకుడు గుంతలు మంజూరు అయినట్లుగా ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. ఒక్కొక్క ఇంకుడు గుంతకు రూ.92,747 నిధులను ప్రభుత్వం కేటాయించింది. ఈనెల 25వ తేదీ వరకు ఎంపిక చేసిన 23 గ్రామపంచాయతీలలో ఇంకుడు గుంతలను పూర్తిగా నిర్మాణం చేయాలని పంచాయతీరాజ్ ఏఈకి సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామ ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణల వల్ల భూగర్భ జలాలను కాపాడవచ్చని తెలిపారు. ఈ ఇంకుడు గుంతల నిర్మాణాలకు గ్రామ సర్పంచులు, ఉపసర్పంచ్లు మరియు వార్డ్ మెంబర్లు అందరూ సహకరించాలని తెలిపారు.

# ట్రాక్టర్ ఢీకొట్టి బాలుడు మృతి

మేకార్తి దినపత్రిక, మార్చ్ 18 ముస్తాబాద్



ముస్తాబాద్ మండలంలోని మొర్రపూర్ గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. భూక్యా ఇషాన్ అనే బాలుడు స్కూల్ నుంచి ఇంటికి వచ్చి సైకిల్ తీసుకుని బయటికి వెళుండగా ప్రమాదానికి గురయ్యాడు. మొరాపురం గ్రామం నుంచి కంకర లోడుతో వెళ్తున్న ట్రాక్టర్, ఇషాన్ ప్రయాణిస్తున్న సైకిల్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఇషాన్ మహర్షి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నట్లు తెలిసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. బాలుడి మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# ఖాజిపల్లి ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ జిన్నారం

మేకార్తి దినపత్రిక



గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డ పోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగా రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు బాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరసింహ, గ్రామ పుర ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పునుంతల దుందుభి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా

**- రాత్రివేళ అక్రమ ఇసుక రవాణా తరలింపు కు అధికారులతో ఒప్పందాలు**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అందరికీ ఇసుక అందించాలనే లక్ష్యంతో మన ఇసుక -మన వాహనం పథకాన్ని ప్రవేశపెట్టిన, అధికారుల స్వార్థం వల్ల అది అక్రమ రవాణా చేసే వారి పాలిట వరంగా మారింది. జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయకూడదని జారీ చేస్తున్నప్పటికీ మండల స్థాయిలో మాత్రం అది అమలు కావడం లేదు. అక్రమ ఇసుక రవాణా చేసే వారితో కొందరు అధికారులు కలిసి రాత్రి వేళల్లో అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వారితో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. అక్రమ ఇసుక రవాణా



చేసే ఒక్కో ట్రాక్టర్ నుంచి అధికారులు 10 నుండి 15వేల రూపాయలు వరకు వసూలు చేసి అక్రమ రవాణాకు సహకరిస్తున్నట్లు తెలిసింది. రాత్రి సమయాలలో అక్రమ రవాణా కు పాల్పడి ట్రాక్టర్లు గ్రామాల నుంచి పరుగులు పెడుతుండడంతో గ్రామస్తులు మరియు పట్టణ ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కూలీల పొట్ట గొట్టొద్దు.

**- మండుటెండలో పని.. కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా..**

**- ఐరిస్ ఫోటో విధానాన్ని రద్దు చేసి, వారానికోసారి కూలీ డబ్బులు ఇవ్వాలి.- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం,నర్సింలు డిమాండ్**

మేకార్తి దినపత్రిక



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కూలీల పొట్టగొట్టే వి.బి.జి. రాం.జీ చట్టాన్ని రద్దు చేయాలని కూలీల పొట్ట కొట్టొద్దని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు కేంద్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు కూలీలతో కలిసి ధర్నా నిర్వహించి అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు బయటయించడం ఎంపీడీవోనికి గెలావ్ చేసి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది అనంతరం ఎంపీడీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి నాయకురాలు పార్వతమ్మ, వెంకటమ్మ, లక్ష్మయ్య, శ్రీను, ప్రవీణ్, అంతయ్య, ప్రమీల, మంజుల, యాదమ్మ, నీలమ్మ, మానెమ్మ, సుశీల, ఫరీద్, మానేయ, పెంటమ్మ, మహేశ్వరి, లక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఏడవ వార్డులో పందుల వీరవిహారం.... భయాందోళనలో కాలనీవాసులు

**- అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డులో పరిశుభ్రత లోపం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. మహేంద్ర నగర్ కాలనీలోని చర్చి వెనుక భాగంలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ చుట్టుపక్కల కాలనీ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పందుల సంచారం వల్ల అపరిశుభ్రత పెరిగి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. అదేవిధంగా చెత్త వేయడంతో డంపింగ్ యార్డ్ లాగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు కౌన్సిలర్ల ద్వారా వినతి పత్రాలు అందించినా కూడా ఎలాంటి ఫలితం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి జనసంచారం ఉన్న ప్రాంతంలో పందులు సంచరించకుండా నివారణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు, కాలనీవాసులు తదితరులు డిమాండ్ చేశారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వులో పులుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన అటవీశాఖ

**- అడవికి నిప్పు పెట్టొద్దు... మూగజీవుల ఆర్తనాదం**





మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ దేశంలోనే అతిపెద్ద పులి సంరక్షణ ప్రాంతాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. నల్లమల అడవుల్లో విస్తరించిన ఈ రిజర్వులో పులులు మరియు చిరుతలు, ఏలుగు బంటి వంటి అనేక వన్యప్రాణులు నివసిస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీశాఖ పర్యవేక్షణ, కెమెరా ట్రాప్లు, డ్రోన్ నిఘా వంటి చర్యలు చేపడుతుంది. దట్టమైన నల్లమల అడవిలో మానవ తప్పిదాల వల్ల చలరేగుతున్న మంటలకు వన్యప్రాణులు బలైపోతున్నాయి. ఇప్పటికే హెక్టార్ల కొద్ది అడవి కాలి బూడిదయింది. అడవికి నిప్పు పెట్టడం వల్ల జరిగే నష్టాలపై ఎన్జీవోలు, అటవీశాఖ అధికారులు గ్రామాల్లో వీడియోల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అడవి కన్న తల్లి లాంటిది అని, అటవీ సంపాదన కాపాడడంలో ప్రతి ఒక్కరు పాత్ర వహించాలని తెలిపారు. అడవిలో మంటలు మరియు అక్రమ వేటను అరికట్టేందుకు ప్రత్యేక గస్తీ బృందాలు పనిచేస్తున్నాయని అటవీశాఖ అధికారులు తెలిపారు.

# హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మేకార్తి దినపత్రిక



రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు ప్రజలకు చేసిందేమీ లేదని, సీఎం రేవంత్‌కు మాటలు ఎక్కువ, చేతలు తక్కువ అని బిజెపి మండల అధ్యక్షులు గుండ గాని భరత్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసిల్దార్ శ్రీలత కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు రేవంత్‌రెడ్డి అడ్డగోలు హామీలిచ్చాడని, తీరా గద్దెకెక్కాక అన్నివర్గాలను మోసం చేశాడని దుయ్యబట్టారు.ఆరు గ్యారంటీల అమలుపై తొలి సంతకం పెడతామని రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు కాంగ్రెస్ నేతలు చేసిన వాగ్ధానాలు బుట్టదాఖలు అయ్యాయని విమర్శించారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామన్న ప్రభుత్వం వందల రోజులు గడుస్తున్నా అమలు చేయడం లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని కొలనపల్లి రమణ శర్మ అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండ గాని భరత్, పెద్దముప్పారం వార్డు సభ్యులు మరియు మండల నాయకులు కోలనపల్లి రమణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని డిమాండ్**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని బొమ్మనపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్నటువంటి ప్రభుత్వ ఉపాధి హామీ పని జరిగేటటువంటి ప్రదేశాన్ని రైతు సంఘం జిల్లా నాయకులు మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నటువంటి కూలీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేశా నాయక్ డిమాండ్ చేశారు. కూలీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని జరిగేటటువంటి ప్రదేశంలో కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ పని జరిగేటటువంటి ప్రదేశంలో కూలీలకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులతో పాటు సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**- జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బలమూరు మండలంలోని మహాదేవపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిఐటియు కార్మిక సంఘం నాయకులు సందర్శించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ వీబీ జీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో మహాత్మ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎలా కొనసాగించారో ఇప్పుడు కూడా అదే విధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని తెలిపారుఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ మరియు సి ఐ టి యు కార్మిక సంఘం నాయకులు శంకర్ నాయక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఔదార్యం చాటిన వరంగల్ -2 డిపో ఉద్యోగస్తులు.

**నర్సంపేట డిపో కండక్టర్ కుటుంబానికి రూ.40 వేల ం ఆర్థిక సహాయంతో చేయూత...**

మేకార్తి దినపత్రిక

ఇటీవల ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ బొమ్మ రాజ్ కుమార్ గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందగా... ఇట్టి విషయాన్ని తెలుసుకుని వరంగల్-2 డిపో ఉద్యోగులు, అధికారులు దయార్ధ హృదయులై 83 మంది స్పందించి 40 వేల రూపాయలు అట్టి కుటుంబానికి వరంగల్ -2 డిపో డిపో మేనేజర్ రవిచంద్ర సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జె. భవాని, సీఐ జనరల్ శ్యామ్, డిపో సీనియర్ నాయకులు వీసీ కుమార్, ఎన్. అబ్బయ్య, సీహెచ్. మమత మరియు ముత్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట డిపోకు చెందిన డాక్టర్ గొలనకొండ వేణు వరంగల్-2 డిపో ఉద్యోగస్తులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పురుషులకూ రాయితీ ఇవ్వాలి. ‘క్యాట్ కార్డ్’ పునరుద్ధరించాలి

**- సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్**

మేకార్తి దినపత్రిక

తెలంగాణలో ఆర్టీసీ ప్రయాణికులకు గతంలో అమలులో ఉన్న ‘క్యాట్ కార్డ్’ సౌకర్యాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. తరచూ ప్రయాణాలు చేసే పేద, మధ్యతరగతి వర్గాలపై భారం తగ్గించేందుకు ఈ నిర్ణయం అవసరమని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రూ.250తో పొందే ఈ కార్డు ద్వారా సంవత్సరం పాటు బస్సు చార్జీలపై 10 శాతం రాయితీ లభించేదని గుర్తు చేశారు. దీనివల్ల చిన్న ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, నిరుద్యోగులు వంటి వర్గాలకు గణనీయమైన ప్రయోజనం కలిగేదన్నారు.రాష్ట్ర విభజన అనంతరం ఈ సౌకర్యం రద్దు కావడంతో తరచూ ప్రయాణించే పురుషులపై ఆర్థిక భారం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం మహిళలకు అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణం ప్రయోజనకరమని, అదే తరహాలో పురుషులకూ రాయితీ అవసరమని అభిప్రాయపడ్డారు.రోజువారీ ఉపాధి, విద్య, వైద్యం తదితర అవసరాల కోసం ప్రయాణించే వారికి ‘క్యాట్ కార్డ్’ మళ్లీ అమలు చేస్తే ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ అంశాన్ని ప్రభుత్వం పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు**

మేకార్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో ఈరోజు ఉదయం ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసిన వాతావరణం నెలకొంది. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టిన నేపథ్యంలో అచ్చంపేట పోలీసులు పలువురు ప్రజా సంఘాల నాయకులను మంగళవారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ మరియు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామని, అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికులకు మరియు ఆశా వర్కర్లకు, అంగన్వాడి టీచర్లకు 18 వేల ఫిక్స్ జీతం ఇస్తామని ప్రకటించి అమలు చేయకపోవడం దుర్మార్గమని ఆయన తెలిపారు.పోలీసుల అక్రమ అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com